# లాభం - నష్టం



**సుమన్:-** ఇది మా నాన్నగారి సొంత దుకాణం. అక్కడ ప్రతిరోజూ బజారునుండి సామాన్లు, వస్తువులు కొని ఊర్లో అమ్ముతారు.

**నీలమ్:-** మీ నాన్నగారికి దీనివల్ల ఆదాయం వస్తుందా? ఒకవేళ ఆదాయం వస్తే ఎలా?

**సుమన్:-** దాని గురించి నేనెప్పుడు అడగలేదు. ఈ రోజు మానాన్నగార్కి ఈ విషయం అడిగి చేప్తాను.

**రేఖ:-** అవును సుమన్ నేనుకూడా తెలుసుకోవాలి. మీ నాన్న గార్కి ఇలాంటి వ్యాపారంలో డబ్బులు ఎలా వస్తున్నాయో?

**సుమన్:-** (వాళ్ళనాన్నతో) నాన్న గారు మీ దగ్గర నుండి ముఖ్యమైన విషయాలు తెలుసుకోవాలి మీరు ప్రశ్నలకి సమాధానం చెబుతారా?

**నాన్నగారు:-** సరే సుమన్ తప్పకుండ చెప్తాను.

**సుమన్:-** మీరు దూకాణంలో వస్తువులు అమ్మడం ద్వారా మీకు ఆదాయం ఎలా వస్తుంది.

**నాన్నగారు:-** నేను కొన్ని సామాన్లు అమ్మటం వలన, నాకు వాటి మీద లాభం వస్తుంది. అలాగే ఒక్కొక్క సారి నష్టం కూడా వస్తుంది.

**సుమన్:-** అది ఎలా? నాకు దీని గురించి వివరంగా చెప్పగలరా?

**నాన్నగారు:-** చూడు సుమన్, నేను బజారు నుండి కొన్ని వస్తువులను ఎక్కువ మొత్తంలో కొంటుంటాను. ఎలా అంటే, నేను 100కేజీల పంచదారని 2500 రూ॥లో కొంటాను. ఇక్కడ పంచదార ఖరీధుని కొన్న ధర అంటారు.

**సుమన్:-** అంటె మనం కొన్నధరని కొన్నవెల అంటారా?




**నాన్నగారు:-** అవును సుమన్. మరి ఈ పంచదారని అమ్మడం వల్ల నాకు 2800 రూ॥లు వస్తాయి. ఇక్కడ నేను చక్కెరని 2800 రూ॥కి అమ్మిన దాన్ని అమ్మకం ధర అంటారు. ఐతే ఇప్పుడు చెప్పు సుమన్, ఇలా అమ్మడం వల్ల నాకు ఎంత లాభం వచ్చింది.

**సుమన్:-** మీకు 300 రూ॥లు ఎక్కువ వచ్చింది. నేను చెప్పింది సరైన దేనా?

**నాన్నగారు:-** చాలా బాగా చెప్పావు. ఇది నువ్వు ఎలా తెలుసుకున్నావు?

సుమన్:- నేను 2800 రూ॥ల నుండి కొన్న ధర 2500 రూ॥లు తీసివేశాను. కాబట్టి 300 రూ॥లు వచ్చింది.

2800−2500=300

**నాన్నగారు:-** బాగా చెప్పావు. 2800= అమ్మకం ధర, 2500= కొనుగోలు ధర



**సుమన్:-** అవును నాన్నగారు. ఐతే దీని అర్థం ఏమవుతుంది అంటే అమ్మకం ధర−కొనుగోలు ధర=లాభం

**నాన్నగారు:-** అందు వల్ల, లాభం = అమ్మకం ధర − కొన్న ధర కానీ! సుమన్... నాకు ప్రతీసారి లాభమే రావడం కాదు. ఒక్కొసారి నష్టం కూడా వస్తుంది.

| |
|---|
| కొన్న ఖరీదు = కొనుగోలు ధర |
| ఎంతకి అమ్మితే = అమ్మకం ధర |
| లాభము = అమ్మకం ధర − కొన్న ధర |